దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం.78/2024
తేది: 21-06-2024
స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
PUB/0589

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును.మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి''.

టెండరు నం.	సంక్షిప్త వివరణ
45.24.1090	బెల్ట్ టెన్సనింగ్ డివైజ్
33.24.1013	ఫ్లెక్స్ బాల్ కేబుల్ కంప్లీట్ సెట్
31.24.1932	ఇంటర్మీడియట్ ఓవర్‌హాలింగ్ (IOH)
38.24.2294	డి.వి.కియో టైప్ కొరకు POH కిట్
56.24.7002	5 వాట్ విహెచ్‌ఎఫ్ సరఫరా
25.24.4562	రెసిస్టర్ ఎలిమెంట్స్ సెట్
25.24.4624	ఇంటర్మీడియట్ ఓవర్‌హాలింగ్ (IOH)
33.24.1405	కంట్రోల్ ఆర్మ్ సపోర్ట్ సెట్
25.24.4831	ప్రొగ్రామ్డ్ స్విచ్‌ల సెట్
66.24.5396	బల్లాస్ట్ స్క్రీన్ ప్రొక్యూర్‌మెంట్
66.24.5384	వాల్వ్‌లు, హైడ్రాలిక్ మోటార్ ప్రొక్యూర్‌మెంట్
60.23.6806	మోటార్ GP ELE, డైనమో ప్రొక్యూర్‌మెంట్
38.24.1209	ఆటోమెటిక్ ట్విస్ట్ లాక్ ఓవర్‌హాలింగ్ కొరకు కిట్
33.24.1384	స్ప్రింగ్ పాట్
66.24.5652	న్యూమాటిక్ సిలిండర్ ప్రొక్యూర్‌మెంట్
38.24.1499	నాన్-ఆస్‌బెస్టాస్ ఆధారిత ఎల్-టైప్
6024PT173	వివిధ రకాల HVN కొరకు రేట్ కాంట్రాక్ట్

గమనిక: టెండరు తెరుచు గడువు తేదీలు: తేది: 08.07.2024న క్ర.సం. 01, తేది: 10.07.2024న క్ర.సం. 02, తేది: 11.07.2024న క్ర.సం. 03 మరియు 04, తేది: 12.07.2024న క్ర.సం. 05 నుండి 07, తేది: 15.07.2024న క్ర.సం. 08 నుండి 10, తేది: 16.07.2024న క్ర.సం. 11 నుండి 13, తేది: 17.07.2024న క్ర.సం. 14 నుండి 17.

పైన తెలిపిన టెండర్లతో పాటు రూ.25 లక్షల కన్నా తక్కువ విలువ గలవి ఉన్నాయి.
వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించగలరు.

ప్రిన్సిపాల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, సికింద్రాబాద్

ఇ-టెండర్ కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
PUB/0590

దిగువ తెలిపిన పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున CE/C-VI/SC, CE/C-IV/SC & CE/C-III/SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ఎస్.సి.రైల్వే, సికింద్రాబాద్, వారు ఇ-టెండర్ కోరుచున్నారు.

క్ర.సం.01, NIT No.19-CAO-C-SC-2024, తేది: 14.06.2024, పనిపేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్: ఆర్‌ఎన్‌ఎన్ అనెగ్లీ బిల్డింగ్ నాల్గవ అంతస్తులో సిఎఒ/సి/ఆర్‌ఎస్‌పి/ఎస్‌సి కార్యాలయంకు అకామడేషన్ ఏర్పాటుకు ప్రతిపాదన, **అంచనా వ్యయం:** రూ.1,13,03,251.70, **బయానా:** రూ. 2,06,500.00, **పూర్తి చేయు కాలం:** 45 (నలభై ఐదు) రోజులు, **తెరచు తేది:** 28.06.2024న 15.00 గం.

క్ర.సం.02, NIT No.20-CAO-C-SC-2024, తేది: 20.06.2024, పనిపేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్: కాజీపేట- విజయవాడ సెక్షన్- కెజడ్‌జి-కెవ యొక్క చింతల్‌పల్లి, ఎల్లూర్ మరియు నెక్కొండ స్టేషన్ల వద్ద ఎఫ్‌ఓబిల మిగిలిన పనులు మూడవ లైన్ పనులు మరియు గుణదల మరియు ముస్తాబాద స్టేషన్స్ రైల్ ఓవర్ రైల్ పనులు విజయవాడ వద్ద మరియు సంబంధిత సకల విధ పనులు. **అంచనా వ్యయం:** రూ. 5,81,34,306.38, **బయానా:** రూ. 4,40,700.00, **పూర్తి చేయు కాలం: 6 (ఆరు) నెలలు, తెరచు తేది:** 12.07.2024న 15.00 గం.

క్ర.సం.03, NIT No.21-CAO-C-SC-2024, తేది: 20.06.2024, పనిపేరు: కోటిపల్లి-నర్సాపూర్ కొత్త బిజి లైన్- 1) ఇంతకుముందే సేకరించిన రైల్వే భూమి యొక్క రైల్వే భూమి సరిహద్దులను గుర్తించుట మరియు మార్క్ చేయుట కొరకు ప్రతిపాదన, 2) కోటిపల్లి నుండి అమలాపురం, కి.మీ. 45/0 నుండి కి.మీ.58/0 వరకు (గౌతమి బ్రిడ్జ్ మినహా) మరియు వసిష్ట బ్రిడ్జ్ ఎ2 నుండి నర్సాపురి కి.మీ.92/0 నుండి కి.మీ.101/0 వరకు రైల్వే అలైన్‌మెంట్ రెండు వైపులా గుర్తించిన రైల్వే సరిహద్దుల పొడవున ఆర్‌సిసి పోస్ట్స్ మరియు బార్‌బ్డ్ వైర్‌తో భూమి సరిహద్దు ఫెన్సింగ్ నెలకొల్పుట. **అంచనా వ్యయం:** రూ.3,82,49,456.80, **బయానా:** రూ.3,41,300.00, **పూర్తి చేయు కాలం: 6 (ఆరు) నెలలు, తెరచు తేది:** 12.07.2024న 15.00 గం.

i) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ https://ireps.gov.in కు లాగిన్ కండి.
ii) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజులోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
iii) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కన్‌స్ట్రక్షన్, సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నెం. DRM/Works/ SC/85/2024/OT
తేది: 20.06.2024
PUB/0592

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 06.07.2024న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.01, ఇ-టెండర్ నెం.85_S_SC_24_OT, పని పేరు: KZJ-BZA, DKJ-MUGR & MTMI-JPTN సెక్షన్లు-Sr.DEN/South/SC సెక్షన్ పరిధిలో వర్షాకాలంలో ప్రస్తుతమున్న RUB/ వంతెన లొకేషన్ నుండి నీటిని తొలగించుట మరియు బురద మేటను శుభ్రం చేయుట. **సుమారు టెండర్ విలువ:** రూ. 1,05,32,900/-, **బయానా:** రూ. 2,02,700/-, **నెలల్లో నిర్వహణ కాలం:** లేదు, **నెలల్లో పూర్తిచేయు కాలం :** 06, **నిర్దిష్ట అర్హతా ప్రమాణం నిమిత్తం ఇదే తరహా పనుల పరిశీలన:** సి-3: ఏవైనా సివిల్ ఇంజినీరింగ్ పనులు (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహా)

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు ఎటువంటి మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు.
2. కాగోరు టెండరుదారులు అందరు ఆన్‌లైన్ చెల్లింపులు/BG ద్వారా మాత్రమే బయానాను చెల్లించాలని కోరబడుచున్నారు.
3. ఎటువంటి కారణం తెలుపకుండా టెండరు రద్దు చేసే హక్కు రైల్వే వారికి కలదు.
4. కాగోరు టెండరుదారులు అందరు GSTIN గుర్తింపు నం.లు పొంది, తమ ఆఫరుతో దాఖలు చేయాలని కోరబడుచున్నారు.

సీనియర్ DEN/Co-ord/సికింద్రాబాద్

మొహర్రం ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): మొహర్రం ఏర్పాట్లపై మైనార్టీ సంక్షేమశాఖ అధికారులతో సెక్రటేరియెట్‌లో సీఎంవో కార్యదర్శి శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. పండును ప్రశాంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మతపెద్దలతో ఈనెల 28న ప్రభుత్వం చర్చించనున్నదని వెల్లడించారు. అధికారులు, మతపెద్దలు సమావేశంలో సూచనలు చేయాలని తెలిపారు.

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నెం. DRM/Works/ SC/72-84/AZC/2024/OT
తేది: 20.06.2024
PUB/0591

01.07.2024 నుండి 30.06.2025 వరకు గల కాలానికి దిగువ తెలిపిన వార్షిక జోనల్ కాంట్రాక్ట్ పనుల కొరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున 18.07.2024న 14.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.01, ఇ-టెండర్ నెం.72_CO_ SC_24_OT, పని పేరు: SW-1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్-సికింద్రాబాద్ స్టేషన్ (సర్వీస్ బిల్డింగ్స్ మరియు యార్డ్ సహా) వద్ద మరియు బిజి డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్ మరియు జేమ్స్ స్ట్రీట్ (మినహా). **SW-2)** వార్షిక జోనల్ కాంట్రాక్ట్ -హైదరాబాద్ (సహా) నుండి బేగంపేట్ (సహా) మరియు హుస్సేన్‌సాగర్ జంక్షన్ (సహా) నుండి జేమ్స్ స్ట్రీట్ (సహా). **SW-3)** వార్షిక జోనల్ కాంట్రాక్ట్-ఎలక్ట్రికల్ లోకో షెడ్/ లాలాగూడ. **సుమారు టెండర్ విలువ:** రూ.1,99,00,000/-, **బయానా:** రూ. 2,49,500/-

క్ర.సం.02, ఇ-టెండర్ నెం. 73_CR_SC_24_OT, పని పేరు: SW-1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్-వంగపల్లి (మినహా) నుండి కాజీపేట (మినహా), డిఎల్‌ఎస్/ కెజడ్‌జె కాలనీ (సహా), **SW-2)** వార్షిక జోనల్ కాంట్రాక్ట్- డీజిల్ లోకో షెడ్ కాజీపేట వద్ద. **సుమారు టెండర్ విలువ:** రూ.1,03,80,000/-, **బయానా:** రూ.2,01,900/-

క్ర.సం.03, ఇ-టెండర్ నెం.74_CR_SC_24_OT, పని పేరు: SW-1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్- కాజీపేట స్టేషన్ (సహా), కాజీపేట కాలనీ ఇఎల్‌ఎస్ కాలనీ (సహా), డిఎల్‌ఎస్ కాలనీ (మినహా), కాజీపేట యార్డ్ మరియు స్టేషన్ పరిధి, **SW-2)** వార్షిక జోనల్ కాంట్రాక్ట్- ఎలక్ట్రిక్ లోకో షెడ్ కాజీపేట వద్ద. **సుమారు టెండర్ విలువ:** రూ.1,57,40,000/-, **బయానా:** రూ.2,28,700/-

క్ర.సం.04, ఇ-టెండర్ నెం.75_CR_SC_24_OT, పని పేరు: SW-1) వార్షిక జోనల్ కాంట్రాక్ట్- సనత్‌నగర్ (సహా) గూడ్స్ కాంప్లెక్స్‌తో సహా మరియు మౌలాలి-సనత్‌నగర్ బైపాస్ లైన్ నుండి హుస్సేన్ సాగర్ జంక్షన్ (మినహా), మౌలాలి (మినహా) నుండి బేగంపేట (మినహా), **SW-2)** వార్షిక జోనల్ కాంట్రాక్ట్- మౌలాలి (సహా) నుండి వంగపల్లి (సహా), **సుమారు టెండర్ విలువ:** రూ.1,45,00,000/-, **బయానా:** రూ.2,22,500/-

క్ర.సం.05, ఇ-టెండర్ నెం.76_N_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్ -కాజీపేట (మినహా), బెల్లంపల్లి (మినహా), **సుమారు టెండర్ విలువ:** రూ.1,11,00,000/-, **బయానా:** రూ.2,05,500/-

క్ర.సం.06, ఇ-టెండర్ నెం.77_N_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- బెల్లంపల్లి (సహా)- బల్లార్షా (మినహా) బెల్లంపల్లి - బల్లార్షా సెక్షన్ మరియు మానిక్‌గర్ - గడ్చందూర్ సెక్షన్‌పై కొల్లిరీస్ సైడింగ్స్ సహా. **సుమారు టెండర్ విలువ:** రూ.1,54,00,000/-, **బయానా:** రూ.2,27,000/-

క్ర.సం.07, ఇ-టెండర్ నెం. 78_NW_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్ - పెద్దపల్లి (మినహా)- నిజామాబాద్ (మినహా). **సుమారు టెండర్ విలువ: రూ.80,00,000/-, బయానా: రూ.1,60,000/-**

క్ర.సం.08, ఇ-టెండర్ నెం. 79_NW_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- జహీరాబాద్ (మినహా) నుండి పర్లి వైజ్‌నాథ్ (సహా) మరియు సెక్షన్ ఖానాపూర్ (సహా) - తేజ్ - సుల్తాన్‌పూర్ (మినహా). **సుమారు టెండర్ విలువ:** రూ.95,00,000/-, **బయానా:** రూ.1,90,000/-

క్ర.సం.09, ఇ-టెండర్ నెం. 80_S_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- ఖమ్మం (మినహా) నుండి కొండపల్లి (మినహా) మరియు మోటుమర్రి నుండి జగ్గయ్యపేట సెక్షన్. **సుమారు టెండర్ విలువ: రూ.88,00,000/-, బయానా: రూ.1,76,000/-**

క్ర.సం.10, ఇ-టెండర్ నెం. 81_S_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- కాజీపేట (మినహా) నుండి గార్ల (సహా) మరియు మైక్రోవేవ్ స్టేషన్ కేసముద్రం సమీపాన. **సుమారు టెండర్ విలువ:** రూ.95,00,000/-, **బయానా:** రూ.1,90,000/-

క్ర.సం.11, ఇ-టెండర్ నెం. 82_S_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- డోర్నకల్ (సహా) నుండి భద్రాచలం రోడ్ (సహా), గార్ల (మినహా) నుండి డోర్నకల్ (మినహా) నుండి ఖమ్మం (సహా) కారేపల్లి నుండి సింగరేణి బొగ్గు గనులు మరియు భద్రాచలం రోడ్ నుండి మణుగూరు సెక్షన్‌తో సహా. **సుమారు టెండర్ విలువ: రూ.1,41,00,000/-, బయానా: రూ.2,20,500/-**

క్ర.సం.12, ఇ-టెండర్ నెం. 83_W_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- సనత్‌నగర్ (మినహా) నుండి ధారూర్ (సహా) మరియు వికారాబాద్ నుండి జహీరాబాద్ (సహా) మరియు MMTS స్టేషన్స్ తెల్లాపూర్, బిహెచ్‌ఇఎల్ మరియు రామచంద్రాపురం. **సుమారు టెండర్ విలువ:** రూ. 1,06,75,000/-, **బయానా:** రూ.2,03,400/-

క్ర.సం.13, ఇ-టెండర్ నెం. 84_W_SC_24_OT, పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్- ధారూర్ (మినహా) నుండి వాడి (మినహా). **సుమారు టెండర్ విలువ:** రూ.1,24,00,000/-, **బయానా:** రూ.2,12,000/-

రూ.50.00 లక్షల కంటే ఎక్కువ వ్యయం గల పైన తెలిపిన పనుల కొరకు, ఇదే తరహా పనుల కొరకు ప్రామాణిక అర్హత ప్రమాణాలు ''సి-5: ఏదేని సివిల్ ఇంజినీరింగ్ పని/ జోనల్ మెయింటెనెన్స్ పనులు''

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు ఎటువంటి మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు.
2. కాగోరు టెండరుదారులు అందరు ఆన్‌లైన్ చెల్లింపులు/BG ద్వారా మాత్రమే బయానాను చెల్లించాలని కోరబడుచున్నారు.
3. ఎటువంటి కారణం తెలుపకుండా టెండరు రద్దు చేసే హక్కు రైల్వే వారికి కలదు.
4. కాగోరు టెండరుదారులు అందరు GSTIN గుర్తింపు నం.లు పొంది, తమ ఆఫరుతో దాఖలు చేయాలని కోరబడుచున్నారు.

సీనియర్ DEN/Co-ord/సికింద్రాబాద్

A0746
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

ముకుతాడు ఎవరికి?

- **ఇద్దరు మంత్రులకు 'అధికారిక సమాచారం' బాధ్యతలు**
- **మిగతా మంత్రులను కట్టడి చేసేందుకేనని అనుమానాలు**
- **మీడియాకు లీకులపై క్యాబినెట్‌లో వాడివేడి చర్చ**

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని మీడియాకు అందించే బాధ్యతను మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అప్పగిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. ఇతర మంత్రులను ముఖ్యంగా ముగ్గురు సీనియర్లను కట్టడి చేసేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి నిర్ణయం తీసుకున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. క్యాబినెట్‌లోని కొందరు సీనియర్ మంత్రులు తన మాట వినడం లేదని, మీడియాకు తరుచూ లీకులు ఇస్తున్నారని సీఎం భావిస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో కొన్నాళ్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అంతర్గతంగా తీసుకుంటున్న నిర్ణయాలు, చర్చిస్తున్న అంశాలను కూడా కొందరు అత్యుత్సాహంతో బయటికి చెప్తుండటంతో నష్టం వాటిల్లుతున్నదని సన్నిహితుల దగ్గర అసహనం వ్యక్తంచేసినట్టు సమాచారం. మరోవైపు కొందరు మంత్రులు సైతం తమ శాఖకు చెందిన సమాచారం ఇతర మంత్రులు ఎలా చెప్తారంటూ సీఎంకు ఫిర్యాదు చేసినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అధికారిక సమాచారాన్ని అందించే బాధ్యతను ఆ ఇద్దరు మంత్రులకు అప్పగించారని చెప్పుకుంటున్నారు. మంత్రులంతా తమ శాఖల అంశాలను మాత్రమే మాట్లాడాలని సీఎం ప్రెస్‌మీట్‌లో చెప్పిన సంగతి తెలిసిందే. దీంతో మంత్రులు ఇతర అంశాలు మాట్లాడొద్దని కట్టడి చేయడంతో పాటు ఒకవేళ మాట్లాడినా వాటికి ఎలాంటి విలువ ఉండదని సీఎం బహిరంగంగానే చెప్పినట్టయ్యింది. అయితే, ఈ నిర్ణయం ఎవరిని ఉద్దేశించి తీసుకున్నారనే చర్చ మొదలైంది. ముగ్గురు సీనియర్ మంత్రులను కట్టడి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. వారు ప్రెస్‌మీట్ పెట్టినప్పుడు అన్ని అంశాలపై మాట్లాడుతున్నారని, తమకు సన్నిహితులైన జర్నలిస్టులకు లీకులు ఇస్తున్నారని సీఎం దృష్టికి వచ్చినట్టు చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే 'కట్టడి' చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

'ఇన్‌సైడ్' చెప్పొద్దు?

మీడియాకు వరుసగా లీకులు ఇస్తుండటంపై క్యాబినెట్ సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. సీఎంతో మంత్రుల సమావేశాలు, క్యాబినెట్ సమావేశాలు, ఉప సంఘం సమావేశాల సందర్భంగా జరిగే చర్చల గురించి ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి చెప్పొద్దని ముఖ్యమంత్రి స్పష్టంచేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. విషయాలు బయటికి వెళ్తే మంత్రుల మధ్య అనైక్యత ఉన్నదని బయట చర్చ జరుగుతున్నదని అనుకున్నట్టు తెలిసింది. అందుకే అధికారిక సమాచారం ఇచ్చే బాధ్యతను ఇద్దరు మంత్రులకు ఇవ్వాలని చర్చించి, నిర్ణయం తీసుకున్నారని సమాచారం. దీంతోపాటు క్యాబినెట్ సమావేశంలో బడ్జెట్‌పై చర్చ జరిగినట్టు తెలిసింది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత పెట్టాలా? లేదా కొనసాగుతుండగానే బడ్జెట్ ప్రవేశపెట్టొచ్చా? అని చర్చించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రానికి ఏ మేరకు నిధులు వస్తాయో తెలుస్తాయని, కాబట్టి పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతుండగానే రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకోవచ్చని అధికారులు చెప్పినట్టు సమాచారం. దీనిపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిసింది.

'కోత'లయ్యాకే పెట్టుబడి సాయం!

సెప్టెంబర్ దాకా రైతుభరోసా లేనట్టే?

- **పథకం అమలుపై 'చర్చల' మెలిక**
- **ప్రక్రియ పూర్తికి కనీసం రెండు నెలలు పట్టే అవకాశం**
- **సీఎం ప్రకటనతో రైతుల్లో నిరాశ**

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): రైతుభరోసాకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన అన్నదాతలను నిరాశ పరిచింది. ఈసారి కూడా పెట్టుబడి సాయం విత్తన దశలో కాకుండా, కోతల దశలో వస్తుందేమోననే చర్చ మొదలైంది. జూన్‌లోనే వానకాలం పెట్టుబడి సాయం పంపిణీని ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ, ప్రభుత్వం 'చర్చల' పేరుతో పెట్టిన మెలికతో సెప్టెంబర్ వరకు రైతుభరోసా అందే అవకాశం లేదని వ్యవసాయ, ఆర్థికరంగ నిపుణులు భావిస్తున్నారు. రైతుభరోసా మార్గదర్శకాలపై క్యాబినెట్ సబ్ కమిటీని నియమిస్తున్నామని, ఈ కమిటీ జూలై 15 నాటికి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని సీఎం చెప్పారు. ఆ తర్వాత ఈ నివేదికను అసెంబ్లీలో చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు అంటే, అసెంబ్లీ సమావేశాలు పూర్తయి, ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలోగా జూలై నెల ముగుస్తుంది. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా అధికారులు కొత్త నిబంధనలను రూపొందించాల్సి ఉంటుంది. ఆ తర్వాత అర్హుల జాబితాను రూపొందించాలి. వాటిని గ్రామాలవారీగా ప్రదర్శించి, రైతుల నుంచి ఏవైనా అభ్యంతరాలుంటే స్వీకరించి, మార్పులు చేయాల్సి ఉంటుంది.

కౌలు రైతుల గుర్తింపు ఎలా?

రైతుభరోసా కింద కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. వారిని ఎలా గుర్తిస్తారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కౌలు సమయంలో రైతుల నుంచి అఫిడవిట్లు తీసుకున్న కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈ లెక్కన కౌలు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంటుంది. ఆ జాబితాపై అభ్యంతరాలు వ్యక్తమయ్యే క్రమంలో పరిష్కరించే బాధ్యత కూడా ప్రభుత్వంపైనే ఉండనున్నది. చివరగా.. కొత్తగా అర్హుల జాబితా, కౌలు రైతుల జాబితాను క్రోడీకరించి, ఒకే భూమికి ఇద్దరికి పెట్టుబడి సాయం అందకుండా వడబోయాల్సి వస్తుంది. వీటికి అనుగుణంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు, చేర్పులు చేయాల్సి వస్తుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం నెల నుంచి నెలన్నర సమయం పడుతుందని నిపుణులు చెప్తున్నారు. ఈ లెక్కన ఆగస్టులో కూడా రైతుభరోసా అందడం అసాధ్యమని స్పష్టంచేస్తున్నారు. సెప్టెంబర్‌లో పెట్టుబడి సాయం అందే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు.

వరుసగా రెండోసారి

సీఎం రేవంత్‌రెడ్డి చేసిన తాజా ప్రకటనతో ప్రభుత్వం వరుసగా రెండోసారి పెట్టుబడి సాయాన్ని ఆలస్యం చేయనున్నట్టు స్పష్టమవుతున్నదని రైతులు వాపోతున్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9నే రైతుభరోసా నిధులు వేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హడావుడి చేసిన సంగతి తెలిసిందే. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలస్యంగా పంపిణీని ప్రారంభించి, మే రెండో వారం వరకు కొనసాగించింది. ఈ దఫా కూడా ఇదే పరిస్థితి రానున్నది. ఇప్పటికే రైతులు అప్పులు తెచ్చి పంటలు వేస్తుండగా, పెట్టుబడి సాయం మాత్రం మరో రెండున్నర నెలల తర్వాత కోతలు ప్రారంభమయ్యే సమయంలో అందే అవకాశాలున్నాయని నిపుణులు చెప్తున్నారు.

కటాఫ్ తేదీలు ఖరారు

మొదటిపేజీ తరువాయి...

పొందుపరుస్తామని తెలిపారు. రోడ్లు, కొండలు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు, ధనికులకు రైతు భరోసా ఇస్తున్నారనే చర్చ జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పారదర్శకంగా పెట్టుబడి సాయం అందించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తున్నట్టు ప్రకటించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కమిటీ రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు, ఇతర వర్గాలతో చర్చలు జరిపి జూలై 15లోగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని చెప్పారు. ఈ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి అందరి సూచనలతో పారదర్శకంగా అమలు చేస్తామని తెలిపారు.

మంత్రులు తమ శాఖకే పరిమితం..

క్యాబినెట్ నిర్ణయాలు, ప్రభుత్వ పరిపాలనాపరమైన నిర్ణయాలను వెల్లడించే బాధ్యతను మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అప్పగించినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారిద్దరు ఇచ్చే సమాచారమే ప్రభుత్వ అధికారిక సమాచారమని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎలాంటి సందేహాలు ఉన్నా వారిద్దరినే అడగాలని చెప్పారు. మిగతా మంత్రులు తమ శాఖలకు సంబంధించిన సమాచారానికి మాత్రమే పరిమితం కావాలని సూచించారు.

బీఆర్ఎస్ రుణమాఫీ.. రూ.28వేల కోట్లు

గత పదేండ్లలో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రెండుసార్లు రుణమాఫీ చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 2014 మార్చి 31వ తేదీని కటాఫ్‌గా నిర్ణయించి.. రూ.16వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని చెప్పారు. ఆ తర్వాత రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు 2018 డిసెంబర్ 11వ తేదీని కటాఫ్‌గా పేర్కొని, రెండోసారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసిందని వెల్లడించారు. మొత్తంగా కేసీఆర్ ప్రభుత్వం రెండు దఫాల్లో కలిపి రూ.28వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని తెలిపారు.

బగ్గా డిస్టిలరీస్‌లో అక్రమ మద్యం

- **సుంకం ఎగవేతకు పాత లోగోలు**
- **ఎక్సైజ్‌శాఖలోని ఓ ఉన్నతాధికార పాత్ర?**
- **5 లక్షల అక్రమ మద్యం పట్టివేత**

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): ఎక్సైజ్ శాఖను బురిడీ కొట్టించి ప్రభుత్వానికి సుంకం చెల్లించకుండా వంద పెట్టెల మద్యాన్ని అమ్మేసి సొమ్ము చేసుకున్న ఉదంతం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. బగ్గా డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తెలంగాణ బ్రూవరీస్ కార్పొరేషన్‌కు మద్యం సరఫరా చేస్తున్నది. ఆ కంపెనీకి చెందిన జనరల్ మేనేజర్, ఎక్సైజ్ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి మద్యాన్ని పక్కదారి పట్టించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులకు అనుమానం రాకుండా పాత లిక్కర్ లోగోలను సేకరించి వాటిని వాడుకొని వందల కొద్దీ కాటన్ల మద్యాన్ని తయారు చేసి పెట్టుకున్నారు. వీటి విలువ రూ.5 లక్షల వరకు ఉంటుందని సమాచారం. ఈ విషయంలో స్టేట్ టాస